విశాలాంధ్ర

కథానిక

ప్రేమలేఖ

లక్ష్మీకాంతమోహన్

అది యెడారిలాగా నిర్మానుష్యంగానూ, భయం గొలుపుతూనూ వుండే వొక కొండ ప్రాంతం.

నలు పక్కలకీ యెంతమేరం దృష్టి సారించి చూసినప్పటికీ గడ్డీగాదమూ, చెట్టూ పుట్టా, ముళ్ళపొదలూ మొదలైనవి నిండా పెరిగివున్న కొండలు తప్పితే యికేమీ కనపడవు: అసలు చుట్టు పక్కల చాలా మైళ్ళ వరకూ వూళ్ళు లేనేలేవు.

చాలాగ్రామాల్ని నిలువునా అగ్నికి ఆహుతిజేసినా, అమెరికన్ సైన్యాలు ఆ ప్రాంతాన్ని "ఆక్రమించినాయి" వొక ప్రచండమైన బోరుకు కప్ప ఆకారంలో వున్న వొక కొండ ముంగిట వాళ్ళు డేరాలు వేసికొని వున్నారు. ఆ డేరాలు బూడిదరంగుగా వుండి ఆ ప్రాంతంతో కలిసిపోయినట్లున్నాయి అయితే డేరాలేగాక, అవుసరం వచ్చినపుడు సరుగు యెఱుక్కలుగా పోయి దూరటానికి వాళ్ళు గోతులుగూడా తవ్వుకొని తయారుగా వున్నారు. అక్కడక్కడా అమర్చబడిన మెషీన్ గనులు యెప్పుడూ తమతలలు పైకెత్తి చూస్తూనేవున్నాయి, కివచిచలాడే పక్షి పిల్లలకోసం చెట్టుకింద వున్న కుక్క మోరెత్తి చూసేట్లు.

కప్ప ఆకారంలో వున్న ఆ కొండలో, దక్షిణభాగాన, ఒక పెద్ద గుహ తిమింగలంలాగా నోరుతెరుచుకొని వుంది. నీలిరంగు కళ్లూ, కొవ్వుతో ముడతలుపడిన గడ్డమూ గల్గి బొట్టి గూటంలాగా వుండే వొక అమెరికన్ ఆఫీసరు రాబర్టు అనేవాడు-ఆ గుహలో తన సబ్బీ పరంజాం అంతా సర్దుకొని మకాంపెట్టేడు. పగటిపూట ఈ గుహ మనిషి ఎప్పుడూ బయటకురాడు. రాత్రిపూట మాత్రం బయటకొచ్చి కోరలూడిన ముసలివులికి మల్లే ఆ ప్రదేశమంతా తిరుగుతాడు.

"ప్రజాస్వామ్య" రాజ్యాల్లోని యే "జాతీయ" పత్రికా స్మశానం పతు చేయబడిన ఈప్రాంతంలోని ఈగుహలో యేం జరుగుతూంటుందో యెవ్వడూ చెప్పలేదు. అమెరికా అధ్యక్షుడైన "హిజ్ ఎక్సెలెన్సీ" ట్రూమన్‌గారి ఆజ్ఞల ప్రకారం కొరియన్ దేశభక్తుల నుంచి రహస్యాలు లాగటానికి చిత్రహింసలుపెట్టే వొక మహిరావణలోకం అది!

2

అది వుదయం. ప్రకృతినంతా వొక పొగమంచుతెర కప్పివుంది. వొక గుడారంలో కిమ్‌లాన్‌యన్ అనే ఒక కొరియన్ విద్యార్థి వున్నాడు. అతనికి కళ్లు కళాహీనంగానూ, జుట్టు గోధుమరంగుగానూ, దేహచ్ఛాయ పసుపుపచ్చగానూ వుంది. ఆ గుడారంలో కిమ్ ఒక్కడే గాక యింకా నలుగురు కొరియన్లు వున్నారు. వారి ముఖాలు గంభీరంగావున్నా, మకమకలాడుతూ వున్నాయి. వారెవరితోనూ మాటాడకుండా వున్నారు. కాని మాటాడదీయునిలాగా వుండి, పీచుగు జుట్టు గల్గిన అందులోవాడు ఖైదీ మళ్లీ రకంగా వున్నాడు: కాపలా వాడితో కిమ్ మాటాడి నప్పుడల్లా ఆ పీచుగు జుట్టు ఖైదీతన తోటేలాంటి కళ్ళతో కిమ్‌ను వురిమిచూస్తూ మోటేత్తో పొడుస్తున్నాడు.

కాపలామీద యిద్దరు అమెరికన్ సోల్జర్లు వున్నారు. అందులో వొకని పేరు మోర్గన్: అతను కంత్రీ చూపులు గలవాడు; ముఖం పుబ్బుడుగావుంది; మోటు తరహా మనిషి. పోతే యిక రెండోవాడు రేమండ్ బ్యాంక్స్ అనేవాడు; యిరవై యెనిమిదేళ్ళ వయసు; పెద్ద పిల్లికళ్ళు; అందంగా పైకి బంపు దిరిగిన కనురెప్ప మెంటుకలు; చక్కని గడ్డమక్కు.

రేమండ్ వొక చిన్న వ్యాపారి కొడుకు. అతని తండ్రి యాభైయేళ్లు పైబడినవాడు; లోకపు లొసుగు మకుగుల్ని బాగా వంటబట్టించుకొన్న మనిషి; ప్రశాంత జీవనం గడిపేవ్యక్తి; నీతి నిజాయితీలు గల సజ్జనుడు. అతని వ్యాపారం వృద్ధి పొందింది; పలువురిచే పెరిగింది. కాని అతనెన్నడూ నీతిని మరచిపోలేదు. యీ కాలపు లోకం పోకడంటేనూ, దాన్లోని కుట్రలూ క్రూర్యాలూ అంటేనూ అతనికి గిట్టవు కాని, ప్రభుత్వమంటే అతనికొక గురి, భక్తీ వున్నాయి.

"అంతాకర్మ. ప్రభుత్వం యేం చేయగలదు? ప్రజలు అలాంటి రకం!" అని క్రాసు చేసుకొంటూ, లైబ్రరీనుంచి వొకటో రెండో శాస్త్రాలు ఉదహరించుతూ, అతను అంటూండేవాడు.

సైన్యంలోకి యువకుల్ని చేర్చుకొంటున్నారని తెలీగానే, అతను కొడుకు భుజం తట్టుతూ యిలా అన్నాడు:

"పో. జీవిత రంగంలోకి దూకు. దేవుడు నిన్ను ఆశీర్వదించుగాక! కాని, చూడూ, నీపైటెఫీస్గల్కి యెరుగు తిరగమాక; వాళ్ళుచెప్పినట్లుండుచుంటే అడపిల్లల్ని ముట్టుకోమాక తప్పు; పాపం! యెవ్వడూ భగవంతుడ్ని తలుచుకో. ప్రజల్ని హింసింపమాకు. సరే, అదీసంగతి, యికపో..."

రేమండ్ వొట్టిగడుగ్గాయిగా, పోకిరీగా జీవితం గడిపినవాడు. మిలిటరీ అంటే అతనిదృష్టిలో దేశాలుచూడటం పర్యటనలు నిసిరుల్లోలాగా "అధ్యక్షుని కృత్యాలు" చేయటం, కులాసా దిలాసా!

కాని త్వరలోనే అతనికి కనువిప్పు కల్గింది: అమెరికన్ సైన్యాలు పోయిన చోటనల్లా చిత్రవధలు చేయటం, స్త్రీలని చెరచటం, యిళ్ళుల్లాగట్టం-యిలాంటివి తప్పితే రేమండ్‌కి ఇంకేమీ కనిపించలేదు. ఆపైని తాగుడు! కడుపే త్రాగుడు. మట్టి, అతనికి యివన్నీ లోతా, ద్వేషం పుట్టించినాయి.

.....

గుడారపు తన్నుగాడి వానుకొని రేమండ్ నిల్చొని వున్నాడు. మోర్గన్ గూడా నుంచునే వున్నాడు; కాని అతని చాలాకి విసుగడగావుంది; మాటి మాటికి తన గోధుమరంగు పొగగొట్టం లోంచి పొగ తెగపీల్చుతున్నాడు.

రేమండ్ అంటే కిమ్‌కి చాలా గురి కుదిరింది. తన జీవితం - గాజీయజీవితం నువహా - ఇంతా రేమండ్‌కు చెప్పేశాడు కిమ్. రేమండ్ ఒక సిగరెట్ ముట్టించి, అంతా శ్రద్ధగా వివసాగేడు, మధ్య మధ్య అటూ యిటూ చూస్తూ.

"అవును. వొకప్పుడు మేము వీధి వాళ్ళం" అంటూ కిమ్ తన చరిత్ర ఆరంభించేడు. "ధూ స్వాములూ, కడ్డీవ్యాపారులూ మా రక్తం పీల్చి పిప్పి చేసేవాళ్లు. వాళ్ళ భూముల్లో మేము పెట్టిచాకిరీ చేసే గాళ్ళం. బతుకంటే చాలా ఘోరంగా, హీనంగా వుండేది-కేవలం నరకమనుకోండి! పరే, కొంత కాలానికి ప్రజాప్రభుత్వం అధికారంలో కొచ్చింది; మాకు భూములు పంచిపెట్టింది. అవును, అందరు రైతులకీమా మా ప్రభుత్వం మారు ఎరువులూ, ట్రాక్టర్లూ సప్లయిచేసింది. అంతేగాదు, తక్కువ వడ్డీలకి - చాలా తక్కువ వడ్డీలకి - బుణాలు గూడా యిచ్చింది. మా ప్రభుత్వం కాలువలు త్రవ్వించింది; రోడ్లు వేయించింది; మేము యిళ్ళు కట్టుకోటానికి కలపా, రాయీ సప్లయి చేసింది; పన్నులు తగ్గించింది; ధూస్వాములకి మేము ఇవ్వాల్సిన రుణాలు రద్దుచేసింది. ఓహ - వొకటేమిటి? చెప్పితే చాలా వున్నాయి. అయితే నొకటి గుర్తుపెట్టుకోండి. యీ చెప్పిన పనంతా కమ్యూనిస్టులు అధికారంలోకి వచ్చినాక మాత్రమే జరిగింది!

"మేము ఆరుగురం- మా తల్లితండ్రి, యిద్దరు తమ్ములూ, కాక అక్కా, నేనూ. మేము చాలా హాయిగా బతికే వాళ్ళం. అలావుండగా వొక్కసారిగా యీ యుద్ధం వచ్చిపడింది. మీ ప్రభుత్వం ప్రోత్సాహంతో దక్షిణ కొరియా మా దేశానికి చిచ్చుపెట్టింది. యెటు కంటే యుద్ధమో మీకు బాగా తెలుసు.

"వొక రాత్రి బాంబు విమానాలు వచ్చినాయి. మొదట వాళ్ళు నిప్పు కొరువులూ మొదలైనవి మా వూరిమీద విసిరారు. తర్వాత బాంబులు చూస్తుండగానే గ్రామమంతా నిప్పంటుకొన్నది. యిళ్ళు భగభగా మండి బూడిద కుప్పలైనాయి. పశువులూ, పందులూ, కోళ్లూ - అన్నీగూడా ఆ మంటల్లో కాలి చచ్చిపోయినాయి. మరక ప్రజల సంగతేంటి? నూటికి డెబ్బయి వంతులమంది - ఆడవాళ్లూ, పిల్లల్తోసహా - ఆమంటలో మసలూలా మాడిపోయారు. మేమెలాగో తప్పించుకొన్నాం. కాని మానాన్న బాంబు దెబ్బకి చచ్చిపోయాడు. యెన్ని బాంబులని! అబ్బో! వర్ణం అనకోండి! తర్వాత నిమానాలు కిందగాయెరుగుతూ వచ్చి తప్పించుకొని పోతూన్న ప్రజలమీదికి మెషీన్‌గన్‌లు ప్రేల్చినాయి. మేముగ్రామం వదిలికి తప్పించుకోగలిగాం గాని, పొద్దుటే వైన్యంవచ్చి మమ్మల్ని చుట్టు ముట్టింది. ఆ చుట్టుప్రక్కలున్న వాళ్లుగాలించారు. పసుపమ్మ, నాచెల్లెలూ నేనూ వాళ్ళకి దొరికాం. దొరికిన వాళ్ళందర్నీ వొక మైదానం వద్దకు వాళ్ళు తీసుకు పోయారు. అక్కడ అందర్నీ అన్నిరకాల ప్రశ్నలూ అడిగారు. కొరడాల్తోనూ, రైఫిళ్ళతోనూ బాదారు. యెన్నో చిత్రహింసలు పెట్టారు. అతర్వాత అసలుపరకరి ప్రారంభమైంది. వాళ్ళు పడుచుపిల్లల్ని బలవంతికిలాగి క్రూరంగా చెరిచారు. మాఅక్కని గూడాను. అదంతా చూడలేక మేము కళ్లుమూసుకున్నాం. అదైపోయినాక, మమ్మల్ని తాళ్ళతో కట్టి మరొక చోటికి తీసుకు పోయారు. అక్కడ మా అందరిచేతా ఒక పెద్ద అగాధపుగొయ్యి బలవంతాన తవ్వించారు అయితే, తర్వాత ఏంజేశారను కొన్నారు?"

"వో తెలుసు అమాత్రం తెలియదూ?" అని సిగరెట్ పీకను చలాకీగా విసిరేస్తూ రేమండ్ అన్నాడు.

"అవును, తెలవక పోటమేంటి?" అంటూ మోర్గన్ వంక దొంగచాటుగా చూస్తూ కిమ్ అన్నాడు. "తర్వాత మమ్మల్ని ఆ గోతిలోకి తోశారు! మమ్మల్ని బతకుడగానే పూడ్చేశారు!..."

"అయితే మరి నువ్వెలా బతికి వున్నావేంటి?" రేమండ్ అడిగేడు.

"ఆ సంగతే చెప్పవచ్చేది. నే నెలాగో తంటాలుపడి తవ్వుకొని బయటపడ్డాను, కొంతమందిని కూడా బయటికి లాగాను. కాని చాలామంది వుపిరాడక అప్పటికే చచ్చిపోయారు. మా అమ్మ, అక్కా యీగూడాను. కాని మరోసారి వాళ్లు మమ్మల్ని పట్టుకొన్నారు. యిక్కడికి లాక్కొచ్చారు అదీ సంగతి!"

"ఆ మనుష్యుల్ని గూడానా?" అని రేమండ్ తటపటాయిస్తూ కిమ్ పక్కన వున్నవాడికేసి చూసేడు.

"వుహూ. వళ్లను చేయ గలరుగను" తర్వాత నిశ్శబ్దం ఆవరించింది; మధ్య మధ్య సైపేల చేతులూ కళ్లకి వున్న సంకెళ్లుమాత్రం గలగల మంటున్నాయి.

అంతలో హఠాత్తుగా, కొన్ని నిమానాలు అటుకచ్చి, కొన్ని సరుకులు కింద పడేసి వెళ్లిపోయినాయి. గుడారాలో వుండే ఆ పొట్టి గూబగుడ్లవాడు ఆ సరుకుల్ని తీసుకుంటి ఆఫీసర్లతో యేదో గొణగొణ మన్నాడు. తర్వాత అతను సంకలు పంకలో కిమ్ వాళ్లూవున్న గుడారం వద్ద కొచ్చి, కాపలావాళ్ళకేసిన కేకలాం అందుకొని, బైబిలువంక తిరిగి యిలా అన్నాడు:

"కర్రీగా కూచోండ్రా, కుక్కల్లాలా!"

"అరే బదుద్ధాయిలూ," అంటూ ఆ గుహామనిషి కాపలావాళ్ళకేసి తిరిగి, "యీ కుక్కల్తో మాటాడమాకండి! వెళ్ళండా?" అన్నాడు.

"అవుపండయ్యా!"

"భేష్!" అంటూ, లాగుజేబుల్లోకి చేతులుపోనిచ్చి ఆ గుహా మనిషి చకచకా నడిచి పోయేడు.

"వెధవ ముండాకొడుకు!" అని రేమండ్ అన్నాడు. మోర్గన్ ముఖం చిట్లించేడు.

"యిదుగో చూడూ. మీ వాళ్లు యీ యుద్ధం ఆపరాదూ? అందరమూ హాయిగా బతకొచ్చుగా?" అనిరేమండ్ కిమ్‌ని ప్రశ్నించేడు.

"ఈ యుద్ధం మేము మొదలెట్టేమా మేము ఆపటానికి! మీట్రూమన్ లాంటి వాళ్ళు కుట్రపన్ని యీ యుద్ధం లేచి పెట్టారు. మేము సిద్ధమే ఆపటానికి! మరి మీ ట్రూమన్?" అన్నాడు. కిమ్.

"అది నిజమే. కాని...మరి..."

"మీ దేశంలోని యుద్ధోన్మాదులు యీ యుద్ధం వల్ల కోట్లు గడించుతున్నారు. అందుకనే, వాళ్లు యుద్ధం ఆపరు. అందుకనేమనం శాంతిలేకుండా నూకళ్ళు గొంతు లాకళ్ళు వరుకొంటున్నాం!"

రేమండ్ యిది విని తల వేళ్ళాడవేసేడు.

"చూడండి. మీరు ప్రభుత్వానికో, దేశానికో సేవ చేస్తున్నామని అనుకుంటున్నారు. మీరు సోల్జర్ల యొక్క డ్యూటీని గురించి మాటాడతారు కాని, యేమి సేవ? ఎవరికి? ఏమి డ్యూటీ? యెవరికి? అమాయక ప్రజల్ని చంపడం దేశసేవా డ్యూటీయా? పరాయిదేశాల బడబడ డ్యూటీయా? ఆ! మీరు మమ్మల్ని చంపేదెందుకు? మేమ్మీకు యేం కీడుచేశాం? మీ రిక్కడికి యెందు కొచ్చారు అని?"

"నాకేమీ తెలవదు" అన్నాడు రేమండ్ నీరసంగా.

తర్వాత మళ్ళీ శబ్దాలు కిమ్ బయటికి చూస్తూ మాటాడుతున్నాడు. రేమండ్ మళ్లీ సిగరెట్ ముట్టించాడు, కాని మాటాడలేదు. మోర్గన్‌గూడా పైప్ తాగుతున్నాడు; విసుగుగా వుందతనికి.

"నాకు బతకాలనుంది!" అన్నాడు కిమ్.

"నోర్మూయ్ కవిత్వం మాట్లాడకూడదు!" అన్నాడు అతని ప్రక్కనే వున్న పీచుగుజుట్టు ఖైదీ "సిగ్గులేదూ?"

"నువ్వుహారపడ్డావు. నేను చావుకి భయపడటంలేదు. కాని నాకు బతకాలనుంది!"

రేమండ్ తల వంచుకొన్నాడు బాధతోనో మరెందుకో.

ఆ సమయంలో అక్కడికొక ఫ్రెంచి సోల్జరు వచ్చేడు. ఫ్రెంచి క్యాంపునుంచి ఆ గుహామనిషి వద్దకి యిలకేదో వర్తమానం తెచ్చేడు.

ఈ ఫ్రెంచి సోల్జరొక చరటవాగన్న. మంగలి పనిచేసేవాడు. రేమండ్‌లాగానే వీడుగూడా "అధ్యాత్మ కృత్యాల"లోసం సైన్యంలో జేరిన మనిషి. తానొక వీగాధి వీణ్ణను కొంటాడు. డాన్ క్విక్జోట్‌లాగా అతని నడక, చూపులూ ఆలాగే బడాయి కోయగావున్నాయి. వాడు కిమ్‌ను బూటు కాళ్లతో సరదాగా తన్ని, "యేం?" అని వెళ్ళిపోయేడు.

మోర్గన్ అతని వంక గుడ్లు మిటారేసేడు.

"వీడెవడ్రా మన ఆధీనంలోవున్న ఖైదీని తన్నటానికి!" "అటు చూడవోయ్. ఎవరో పిల్ల!" అన్నాడు రేమండ్.

నలుగురు దక్షిణ కొరియా సైనికులు వొక ఆనామబాహులైన ఉత్తర కొరియా యువతిని నడిపిచు కొస్తున్నారు. ఆ నలుగురూ ఆమె పక్కన కొండముందు కోతుల్లాగా వున్నారు. కిం తన తలవంచి బయటిచూసి ఆమెని గుర్తుపట్టేడు.

ఆ సైనికులామెని అగుహా మనిషి వద్దకి తీసుకెళ్ళేరు.

ఆయువతి కిం క్లాసుమేటు ఆమె పేరు షిన్‌సూన్‌జా. ఆమె వొక భూస్వామి కూతురు. కాలేజీలో చదువుకొనేప్పుడు ఆయిద్దరికీ సావాసం కలిసింది. అహుంకారం వున్నప్పటికీ, ఆమె కింకి ప్రాణస్నేహితురాలిగా వుండేది. ఆమె తండ్రి యెత్త జాగర్తలు తీసుకొన్నా, ఆ యువతీ యువకుల మధ్య ప్రేమ చిగిర్చకుండా వుండలేకపోయేరు.

ప్రజల ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక, ఆమె తండ్రిని పిచ్చిపట్టింది. రివాల్వరుతో కాల్చుకొని ఆత్మహత్య చేసుకొన్నాడు.

కొంతసేపటికి షిన్‌సూన్‌జాని యీ గుడారం వద్దకి తీసికొచ్చారు. ఆమె వంక చూస్తూ ఆమె అందానికి ముగ్ధుడౌతూ, మోర్గన్ తన నున్న నిమిషం మెలేసేడు. రేమండ్ వెర్రిమాపులు జూసేడు.

ఆమెతన కళ్ళెత్తి కింకుక చూడనే లేదు కింకి బాధనిలించి. అవమాన భారంతో మూలిగేడు. ఆమె తనని మరచిపోయిందా? ఊహూ, అది అసంభవం! వొకటిపొద్దు కిం కొరకాలు ఆమెవంక చూసేడు. ఊహూ, ఆమె కన్నెత్తలేదు. ఆమె తలలాంచుకొని తన పాదాలవంక చూస్తూ కూచున్నది.

మన్నాటి ఉదయం ఆ గుహామనిషి యీ గుడారంముందు నిల్చొని [illegible] తున్నాడు:

"నుంచోండ్రా, కుక్కల్లాలా!"

ఇంతలో వొక మోటారు ట్రక్కు అక్కడికొచ్చింది.

"అరే [illegible]! నువ్వు గూడా వాళ్ళతో కలిసి వెళ్ళు. ఆ ఆడపిల్లని యీక్కడుంచి తక్కిన వాళ్ళని తీసికెళ్ళండి" అన్నాడాపొట్టి గూబగుడ్లు.

"కాదురా, ముసలి కుక్కా!" అని షిన్‌సూన్‌జా గర్జించింది. "వన్నగూడా వాళ్ళతో పంపరా!"

ఆ గుహామనిషి కనబొమలు ముడిచి, పెదవులు అదిమిపట్టేడు. అంతే. మాటాడలేదు.

కొంతమంది సాయుధ సైనికులు వచ్చి అతనికి శాల్యూట్ చేసేరు.

"కానివ్వండ్రా తొందరగా!

ఆ ఖైదీల్ని వాళ్ళు ఆ ట్రక్కులో పడేసేరు.

"అయ్యా... అయ్యా... నన్ను రక్షించండి. నా ప్రాణాలు కాపాడండి..." అని వొక ఖైదీ యేడ్చుతూ పెట్టేడు.

షిన్‌సూన్‌జా అతనివంక అసహ్యంతో చూసింది.

ఆమె ఆడు సింహంలాగా వారిపై తిరగబడింది, తనని గూడా పంపమని. యెంతో ప్రయత్నం తర్వాత గాని ఆమె లొంగలేదు. యిద్దరూ ఆమె కింకు ముఖంలోకి చూసింది, యెంతో బాధతో. కిం తలవంచుకున్నాడు. అతని కళ్ళు చెమ్మగిల్లినాయి.

ఆ మోటారు ట్రక్కు స్టార్టు అయ్యింది. సర్రున దూసుకుపోయింది ముందుకి.

"బ్రదర్. యిదుగో వొక ఉత్తరం దీన్ని నువ్వు తిరగెళ్ళేవాళ్ళ ఆ అమ్మాయికి ఇవ్వు" అని కిం మెల్లగా ఆ ఉత్తరాన్ని రేమండ్ జేబులో పారేసేడు.

కొంతదూరం పోయినాక రోడ్డు ఆఖరయ్యింది. అక్కడి నుంచి పైనుంచూ ఖైదీల్ని నడిపించుకొని, ముళ్ళ పొదలగుండా, గుట్టల మీదుగా తీసుకొని పోయేరు. వొక పెద్ద కొండ ముందు భాగాన కనబడుతోంది.

వాళ్ల తాళాలు [illegible] వేసేరు. అక్కడ పొడుగాటి కడ్డీ వెళ్ళివుంది సైనికులు ఆ ఖైదీల్ని కొండవేపుకి ముఖం తిప్పించి నిలబెట్టేరు.

ఆ ఖైదీల వెనకాల, [illegible] దూరంలో, సోల్జర్లు నిల్చొని వున్నారు తుపాకీ గొట్టాలు సరిజూసి, యిలా అరిచేడు.

"వాట్!!"

"రెండు!!"

"మూడు!!!"

ఫైరింగు ఫస్‌ఫస్ మన్నాయి.

ఆ కొండలోయ ప్రతిధ్వనించింది.

ఆ అయిదుగురు కొరియన్ దేశభక్తులూ నేలకొరిగేరు.

తుపాకీ పొగలేచి ఆ లోయ అంతా కమ్ముంది.

తిరిగి వెళ్ళేప్పుడు రేమండ్ దొంగచాటుగా ఆ వుత్తరం - కిం రాసిన ఆ వుత్తరం-కింతన ప్రేయసి షిన్‌సూన్‌జాకి రాసిన వుత్తరం - చూసేడు. ఆ "ప్రేమలేఖ"లో యిలా వుంది:

"దేశంకోసం, శాంతి, స్వేచ్ఛ, అభ్యుదయాలకోసం - నేను నేల కొరుగుతున్నా!"

గోదావరి

రమణారెడ్డి

ఆకులందు గాలి
యావులించెడి యపుడు
గగనమందుతార
మొగుడునవపుడు
సాగిలపడ నిదుర
సాక్షాత్కరించగ
ఎగసిపడెనుదాన
వెనకెవరు?

♦ ♦ ♦

'గొప్పకులము బిడ్డ
గోదావరీదేవి'
తప్పనదునరవంచు
తోణకదంచు
మెప్పులిచ్చువారి
ముప్పుమాయలమారి
ఇప్పుడైనసిన్న
ఎగిరాడొ!

♦ ♦ ♦

ముళ్ళపొదలుమీరి
ముంగురులట్లుగా
క్రుళ్ళి పాశవంపు
గుణము మెదవి
పెళ్ళగిల్లు కుజము
పెద్దబాహువులట్లు
లసురదేవిరూప
మాపహిల్లె

♦ ♦ ♦

జేవిజైననాడు
దీవించినవ్విన
కావిమోవి నేడు
గారపట్టి
పర్విగారమూని
నీదేమిపోనట్లు
పెట్టినావు ప్రతిన
పట్టినట్లు

♦ ♦ ♦

వరము తత్తువనుకుంటి మీ
వరద తెత్తువను కుంటిమా?
వరదవు అనుకుంటి మీ
నుని పెదవను కుంటిమా
మా పెదవను కుంటిమా?
మునుగడ వనుకుంటిమీ
పగతుడ వనుకుంటిమా?
బ్రోచెద వనుకుంటిమీ
రాచెద వనుకుంటిమా?
మాతవు అనుకుంటిమీ
మారివి అనుకుంటిమా?
సాధ్వివి యనుకుంటిమీ
స్వైరిణి ననుకుంటిమా?

♦ ♦ ♦

గుణము చెడినయట్టి
గోదావరీ నీవు
మనువు చెడిపి మమ్ము
ముంచినావు
ఇదియె మా ప్రమాణ
మిద్ది దుర్వారమ్ము
విధియెకోడ్పడినను
విడువలేదు

♦ ♦ ♦

దుర్మదాంబు దౌష్ట్య
దుర్దమహూనీదు
మర్మశక్తి నెల్ల
మ్రందజేసి
మర్మజలములోని
గాఢసత్త్వము చూపి
కార్మికాళి యూన
కట్టగట్టి

♦ ♦ ♦

సాగరమ్ము జేసు
సారంపు జలవలల
పొగరు మూపులెక్కి
పొడవడంచి
ముసుగ ద్రాడుతోసి
లగుడమ్ము జూపించి
బగళబద్ధజేసి
నెగడగలము!

వివిధ ఫణితుల భారతీయ ఉత్తమ సంగీతం

ఔత్తరాహ దాక్షిణాత్య పోకడల మేలు కలయిక

మనదేశ గానమాధుర్యం: అంతర్జాతీయ ప్రతిపత్తి

భారతీయ సంగీతం వివిధ ఫణితులు కలది. మార్గ, దేశి అనే ప్రభేదాలతో ప్రాచీన కాలంనుండి వస్తున్న సంగీతం అనేక పరివర్తనలను పొందింది. శాస్త్రీయసంగీతం కేవల సాంకేతిక విన్యాసం వలన సాధారణ మానవులకు క్రమేపీ దూరమౌతున్నది. కేవలం వ్యాపార సరళినే దృష్టిలో నిడుకున్న కొన్ని చలన చిత్రాల, గ్రామఫోను రికార్డులలోని సంగీతం "పాశ్చాత్య సంగీతంలోని చౌకబారు" పద్ధతులను అనుకరిస్తున్నది. ఇటువంటి పరిస్థితులలో సంగీతంలో కావలసిన మార్పులు ఏమో, ఇటీవల విజయవాడ రోటరీక్లబ్‌లో ఆల్ ఇండియా రేడియో డైరక్టర్ శ్రీ సునిల్ బోస్ కావించిన ప్రసంగంలో తెలియరాగలవు. దాక్షిణాత్య ఔత్తరాహ సంగీతాల నేలు కలయికతోపాటు, భారతీయసంగీతానికి అంతర్జాతీయ ప్రతిపత్తి కలగజేయవలసిన ఆవశ్యకత శ్రీ బోస్ ప్రసంగంలో ద్యోతకమవుతున్నది. వారి ప్రసంగంలోని కొన్ని భాగాలను ఈ దిగువ సంక్షిప్త పరుస్తున్నాము.

భారతీయ సంగీతం అమృతమయ పారిజాతం, సంగీతరత్నాకరం, నాట్యశాస్త్రాది గ్రంథాలలో ప్రస్తావింపబడింది. ప్రాచీన గ్రంథాలలో సంగీత మార్గ, దేశి అనే రెండు ప్రభేదాలు కలిగినా పేర్కొన్నారు. శాస్త్రీయ సంగీతం స్పష్టమైన ఉచ్చారణ, గాత్ర మాధుర్యం, పవిత్రత కలిగివుంటుంది ప్రణవమంత్రం జపిస్తున్నట్లు నాదం పలుకుతుంది. పాటుగమనం మాత్రబద్ధమై వున్నట్లు కనిపిస్తుంది. ప్రాచీకాల జానపద సంగీతం క్రియాత్మక స్వభావం కలిగివుంటుంది. సాధారణ మానవుల మనోవేదనలను దేశి సంగీతంలో ప్రస్ఫుటమౌతుంది. వేడుకలు, ఉత్సవాలు, ఊరేగింపులు, పండుగుల్లో జానపద సంగీతం కర్ణపేశలమౌతుంది.

శ్రీ సునిల్ బోస్

మనదేశంలో సంగీతానికి ప్రాపకం

అయితే భారతీయ సంగీతం అల్లా ఉద్దీన్ ఖిల్జీ రాజ్యానికి వచ్చేకాలం వరకు, ఏమీ మార్పు చెందకుండా ఒకే తీరున వున్నదని పండితుల అభిప్రాయం. అల్లాఉద్దీన్ ఖిల్జీ పరిపాలించిన కాలం 13,14 శతాబ్దాలమధ్య. అతని కొలువునకు అమీర్‌ఖుస్రూ అనేక పెర్షియన్ కవిపుంగవులు వచ్చి చేరుకున్నారు. వాటినుండి మన సంగీతంపై పర్షియన్ ప్రభావం పడసాగింది. అంతటితో అది రెండు విధాలుగా వేరుపడిపోయింది. దాక్షిణాత్యులేదా కర్ణాటక సంగీతం. సంప్రదాయ సిద్ధంగా వస్తున్న సనాతన పద్ధతులను, శైలిని పోషిస్తుంది: ఆ మార్గాన్ని అభివృద్ధి పరుస్తుంది. హిందూస్తానీ, లేదా ఔత్తరాహిబాణి. ఇది అనేక మార్పులకు వింగడింపులకు లోనవుతూ క్రమక్రమంగా మొగలుల కాలంనుండి నేటి వరకూ పరిణతి చెందుతూ వస్తున్నది.

ఔత్తరాహ సంగీతానికి బహుశా ముస్లిముల పరిపాలనా కాలంలో హెచ్చు ప్రాపకం లభించిదనుకుంటాను. పరానులు మొగలులు దీనికి జీవంపోశారు. అక్బర్ కాలంనాటికి ఇది తారస్థాయి నందుకుంది. తాన్‌సేన్ మొదలైన ప్రసిద్ధ గాయకుల కాలంలో హిందూవులవద్ద ముస్లిములు, ముస్లింముల వద్ద హిందూవులు సంగీత శాస్త్రాన్ని నభ్యసించేవారు; గాత్ర విద్యను నేర్చుకొనేవారు. వారి భాష వ్రజ భాష.

రాగాలను అన్వయించాలి

శాస్త్రీయ సంగీతాన్ని అవగాహన చేసుకొనేముందు, రాగమంటే ఏమిటో కొద్దిగా పరిశీలించాలి. శాస్త్రీయ సంగీతమంతా రాగములలో అభివ్యక్తమౌతుంది. రాగాలు ఆరు అని రాగిణులు ముప్పైఆరు అని గిరిగీసిన సిద్ధాంతం అధునికం కాదు; అది పాతకాలపు సిద్ధాంత సూత్రీకరణ.

ఒక్కొక్క రాగం సరి, గము, ప, ద, ని అనే స్వరాల కూడిక. స్వరాలు పన్నెండు. ఇందులో ఏడు శుద్ధ స్వరాలు. అయిదు వికృతులు. ఇవి ప్రధాన ప్రాతిపదికలయిన ఇరవైరెండు ఆకృతులనుండి జనియించినవి. ఇవి లేనిదే మంద్ర, మధ్య తారస్థాయిలు లేవు.

ఒక్కొక్కరాగం, ఒక్కొక్క ప్రత్యేక వేళల ఆలాపన చేయాలనే సూత్రం వొకటివుంది. దీనికి కారణమేమంటే, ప్రకృతిలోను మానవుడిలోను వుండే "మూడ్". రాగాలాపనకు కాలనియమమితి అనేదికూడా ఇపుడు కొందరు అంగీకరించడంలేదు.

రాగాన్ని చక్కగా వినిపించగలగడమేకాదు; పరిసరాల వాతావరణంతో ఆయా భావావేశాల కనువుగ, రాగాలను అన్వయించి దానికి సంగీతార్థాన్ని కన్పించాలి. అట్టివాడే గొప్ప సంగీతజ్ఞుడు. భావము, సాహిత్యానికి శబ్దాలు ఎలువంటివో సంగీతానికి స్వరాలు అలువంటివి. సంగీతానికి భావబలిమే శబ్దాలు అవసరమా? అనే ప్రశ్న తలుచు వివదస్తున్నది. శాస్త్రీయ సంగీతం శబ్దాల ప్రమేయం లేకుండానే తన వ్యక్తిత్వాన్ని కాపాడుకోగలదు; శాస్త్రీయ సంగీతం మనలను పరవశంచేసేటందుకు శబ్దాలు అవసరం లేనిమాట నిజమేకావచ్చు. కాని ఒక రాగంలోగల పూర్తి అర్థాన్ని యువకుడ్యోతకం చేయాలంటే శబ్దాల అవసరం. రాగంలోని భావావేశం, సంగీత చిత్రీకరణ మనకు చేటగా నుల ధంగా అవగాహనైయేందుకు శబ్దం తోడ్పడుతున్నది.

శాస్త్రీయ సంగీతం - కొన్ని లోపాలు

గాత్ర సంగీతంలో కంఠసాధనకు ప్రత్యేక ప్రాముఖ్యత కలదు. ఇంతే ప్రధానమైనదైనప్పటికీ ఇందుపై మనదేశంలో తగిన శ్రద్ధ జరగడంలేదు. యూరపులో కొన్ని తరగతుల విధిజన చేయబడింది. ఇక్కడా విధిజనలేదు. శాస్త్రీయత్వం, సాధన, కృషి, ఎంతో అవసరం.

శాస్త్రీయ సంగీతానికి బ్రాడ్‌కాస్టింగ్ సంగీతానికిగల సంబంధం గురించికొద్దిగా వివరిస్తాను. బ్రాడ్‌కాస్టింగ్ మ్యూజిక్ సాంకేతికమైన పద్ధతులతో కూడుకుని వుంది. ప్రజల ఎదుట సభలలో కచేరీలలో పాడే శాస్త్రీయ సంగీతానికీ, దీనికీ భేదంవుండి తీరుతుంది. శాస్త్రీయ సంగీతమనే మాట విన గానే ఒక ప్రశ్నను సాధారణంగా ప్రతివారు

(మిగతా 6 వ పేజీలో)

మెరిసే ప్రతిదీ బంగారం కానట్లే
పతి రంగు అద్దం నిజమైనక్కూకొదు, సులోచనాల నెప్పుడో
నమ్మకమైన చోట, కొనాలి.

(మేనేజరు హారూన్ మరియు కార్టూనా)
డాక్టర్.యస్.ఎం.లుక్మాన్‌గారు
కంటివైద్యులు, మరియు
సులోచనాల నిపుణులు
నుల్తాన్ బజార్. హైదరాబాద్.
ఫోన్.నెం. ——→ 5277

గురునాథ్ ఫార్మసీ. విజయవాడ.
గురునాథ్ అమృత సంజీవి
పక్షవాతము, కీళ్ళవాతము, సిఫిల